## డోనాల్డ్ ట్రంప్‌దే విక్టరీ.. అంచనా వేసిన ప్రఖ్యాత ఆర్థికవేత్త

న్యూయార్క్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో( జూ ఇశ్రీవఇబితినీనిబ) ఈసారి రిపబ్లికన్ పార్టీ నేత డోనాల్డ్ ట్రంప్ విజయం సాధిస్తారని ప్రఖ్యాత ఆర్థికవేత్త క్రిస్టోఫర్ బరార్డ్ తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఆర్థికవేత్తగా క్రిస్టోఫర్‌కు పేరున్నది. నవంబర్ 5వ తేదీన జరిగే దేశాధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విక్టరీ కొట్టనున్నట్లు ఆయన అంచనా వేశారు. బెట్టింగ్ మార్కెట్లు, ఎన్నికల సరళి, ఎలక్షన్ మాడ్యులర్స్ అంచనాలు, ఫైనాన్షియల్ మార్కెట్ల ఆధారంగా ట్రంప్ పార్టీ క్లీన్ స్వీప్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో వెల్లడించారు.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A:L.L.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | బుధవారం 30-10-2024 | సంపుటి : 06 | సంచిక : 35 | పేజీలు : 8 | వెల : రూ 3-00


# ఈ దీపావళి చారిత్రాత్మకం ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: ఈ దీపావళి చారిత్రాత్మకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా న్యూ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద (ఎఐఐఎం)లో రూ.12,850కోట్ల విలువైన పనులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానిని కేంద్రమంత్రులు జేపీ నడ్డా, మన్సుఖ్ మాండవీయ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు దేశం ధన్‌తేరస్ పండుగ, ధన్వంతరి జయంతి వేడుకలు జరుపుకుంటుందన్నారు. ధన త్రయోదశి, భగవాన్ ధన్వంతరి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సమయంలో ప్రజలంతా తమ ఇంటికి కావాల్సిన కొత్త వస్తువులను కొనుగోలు చేస్తారన్నారు.దేశంలోని వ్యాపారవేత్తలకు నేను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ దీపావళి చారిత్రాత్మకమన్న ఆయన.. దాదాపు 500 ఏళ్ల తర్వాత మళ్లీ మరో అద్భుతమైన సందర్భం వచ్చిందన్నారు. అయోధ్యలోని రామ్‌లల్లా జన్మస్థలంలో నిర్మించిన ఆలయంలోనూ వేలాది దీపాలను వెగిలించనున్నట్లు పేర్కొన్నారు. ఇదో అద్భుత వేడుకగా నిలువనుందన్నారు. 500 ఏళ్ల తర్వాత ఈసారి ఈ నిరీక్షణ ఫలించిందన్నారు. ప్రస్తుతం 150కి పైగా దేశాల్లో ఆయుర్వేద దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయుర్వేదం పట్ల ఆకర్షితులవుతున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు.

# కొనసాగుతున్న లోకేశ్ అమెరికాపర్యటన



**పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖులతో భేటీ**
**మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో చర్చలు**
**శంతను నారాయణన్‌తోనూ లోకేశ్ భేటీ**
**ఆపిల్ సంస్థ కార్యాలయం సందర్శన**

అమరావతి,అక్టోబర్ 29 : పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాల పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పలువురు ప్రముఖులను కలిసి చర్చిస్తున్నారు. ఎపి పెట్టుబడులకు అనుకూలమని చెబుతున్నారు. తాజాగా రెండ్ మండ్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో పాటు శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ అయిన లోకేష్.. ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోందనీ, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పెట్టుబడులకు అన్నివిధాల అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. ముందుగా సత్య నాదెళ్లతో జరిగిన సమావేశంలో క్లౌడ్-ఆధారిత ప్లాట్‌ఫామ్‌లను అమలు చేయడం, డేటా అనలిటిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం, సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడం, స్మార్ట్ సిటీ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అనుసరించే డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు మైక్రో సాఫ్ట్ సహకారాన్ని అందించాలని లోకేష్ కోరారు. ఏఐ ప్రాజెక్టులకు అనువుగా ఉన్న అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తయారు చేయాలని భావిస్తున్నామని, ఇందులో భాగంగా అమరావతి లో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని లోకేష్ వివరించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డైనమిక్ టెక్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాల్సిందిగా కోరారు. ఏపీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఒకసారి మా రాష్ట్రానికి వచ్చి పరిశీలించమని కోరిన లోకేష్ ఏపిలో పెట్టుబడులకు గల అవకాశాలను పరిశోధించాలని, ఆంధప్రదేశ్ సమగ్రాభివృద్ధి ప్రణాళికల్లో అధునాతన సాంకేతికను ఏకీకృతం చేయడానికి భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ మైక్రోసాఫ్ట్ సీఈఓను కోరారు. లోకేష్‌తో భేటీ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా ఉందని చెప్పారు. అనంతరం శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ కంపెనీ సీఈవో శంతను నారాయణ్‌తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శంతను నారాయణన్ మాట్లాడుతూ అడోబ్ కంపెనీ ప్రస్తుతం డిజిటల్ మీడియా, క్లౌడ్-ఆధారిత సేవల్లో అగ్రగామిగా ఉంది. ఫోటోషాప్, అక్రోబాట్, ఇల్లస్ట్రేటర్ వంటి సాధనాలను మరింత అందుబాటులోకి తెచ్చామని, సృజనాత్మకత, డాక్యుమెంట్ ఉత్పాదకత, ఏఐ-పవర్డ్ ఇన్నోవేషన్స్ రంగంలో ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ వెర్షన్స్ ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అలాగే శాన్‌ఫ్రాన్సిస్కోలోని యాపిల్ సంస్థ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ఆ

# ఆస్తుల పంపకం జరగనే లేదు

**షర్మిలకు అన్యాయం చేయడం తగదు**
**వైఎస్ ఆస్తుల్లో ఇద్దరికీ సమాన వాటా ఉంది**
**తల్లిగా ఇద్దరికీ న్యాయం జరగాలన్నదే ఆకాంక్ష**
**అబద్దాలు చెబుతున్న వైవి సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి**
**వైఎస్ అభిమానులకు భార్య విజయమ్మ బహిరంగ లేఖ**




అమరావతి,అక్టోబర్29: దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆస్తులు పంచారన్నది అవాస్తవమని ఆయన భార్య వైఎస్ విజయమ్మ తేల్చిచెప్పారు.తాను అడ్డుకోవడానికి ఎంత ప్రయత్నించినా.. జరగ కూడనివి అన్ని తన ముందే జరిగిపోతున్నాయని ఆమె ఆవేదన చెందారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి ఎన్నో అసత్యాలు చెప్పారని అన్నారు. ఈ మేరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులకు ఆయన సతీమణి విజయమ్మ బహిరంగ లేఖ రాశారు. అబద్దాల పరంపర కొనసాగుతుందని చెప్పారు. జగన్, షర్మిల పేరిట వైఎస్ కొన్ని ఆస్తులు పెట్టారని తేల్చిచెప్పారు. ఇది ముమ్మాటికీ ఆస్తులు పంపకం కాదని అన్నారు. షర్మిలకు వైఎస్సార్ ఆస్తులు ఇచ్చారని లిస్టు చదివారు. అలాగే జగన్ పేరిట పెట్టిన ఆస్తుల జాబితా కూడా చదివి ఉండాల్సింది. ఆడిటర్‌గా ఉన్న విజయసాయిరెడ్డికి అన్నీ తెలుసు. ఇంటి బంధువుగా ఎంవోయూపై వైవీసుబ్బారెడ్డి సంతకం చేశారు. మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం బాధ కలిగించింది. అబద్దాల పరంపర కొనసాగకుండా ఉండేందుకే నిజం చెబుతున్నా. అమ్మగా నాకు ఇద్దరు సమానమే.. అలాగే వైఎస్సార్ మాట కూడా ముఖ్యమే. ఆస్తులు ఇద్దరు బిడ్డలకు సమానం అనేది నిజం. నలుగురు పిల్లలకు ఆస్తులు సమానంగా ఉండాలన్నది వైఎస్సార్ ఆజ్ఞ. బాధ్యత గల కొడుకుగా జగన్ ఆస్తులను సంరక్షించాలి. ఆ మేరకు వైఎస్సార్ చివరి రోజుల్లో ఆయనకు జగన్ మాట ఇచ్చారు. నాన్న నీ తర్వాత పాప మేలు కోరే వారిలో నేనే మొదటివాడిని అని.. వైఎస్సార్‌కు జగన్ మాట ఇవ్వడం కూడా నిజం. ఈ విషయం 'నాలో నాతో వైఎస్సార్' పుస్తకంలో ఎప్పుడో రాశానని విజయమ్మ స్పష్టం చేశారు. అమ్మగా నాకు ఇద్దరూ సమానమే. అలాగే ఆస్తులు ఇద్దరికీ సమానమనేది నిజం. అయితే ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు బాధ కలిగిస్తున్నాయి. తల్లిగా అన్యాయం జరిగిన బిడ్డ పక్షాన ఉండటం నా విధి, ధర్మం. ఇంట్లో ఒకబిడ్డకు ఇంకోబిడ్డ అన్యాయం చేస్తుంటే చూసి తట్టుకోవడం కష్టం. హక్కు ఉంది కాబట్టే పాప షర్మిలకు రూ.200 కోట్ల డివిడెండ్లు ఇచ్చారు. పాపకు హక్కు ఉంది కాబట్టే ఎంవోయూ రాసుకున్నారు. ఎంవోయూలో ఉన్న సరస్వతి షేర్స్ వందశాతం.. ఎంవోయూలో లేని యలహంక ప్రాపర్టీ వందశాతం వెంటనే ఇస్తానని.. జగన్ అప్పుడే మాట ఇచ్చి సంతకం పెట్టాడు. వైఎస్సార్ ఉన్నప్పుడు ఆస్తులు పంచలేదు.. అందరం కలిసే ఉన్నాం. ఇప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులేనని వివరించారు. అన్నీ తెలిసీ ఇప్పుడు విజయసాయిరెడ్డి అవాస్తవాలు మాట్లాడారు. వీటన్నింటికీ అప్పుడు.. ఇప్పుడూ నేనే సాక్షిని. అటాచ్‌మెంట్‌లోలేని ఆస్తుల్లోనూ పాపకు అన్యాయం జరిగింది. రాజకీయాల్లో జగన్ చెప్పినట్టే పాప చేసింది. ఇష్టం వచ్చినట్టు మాట్లాడవద్దని అందరినీ కోరుతున్నానని విజయమ్మ తన లేఖలో వెల్లడించారు.

# వైసీపీ హయాంలో అబ్కారీశాఖ అక్రమాలపై విచారణ : ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి : ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆబ్కారీశాఖలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టనున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విశాఖ ఆంధ్ర వర్సిటీలో ఎక్సైజ్ ల్యాబ్‌ను ఎంపీ భరత్‌తో కలిసి సందర్శించారు. అనంతరం విశాఖ జిల్లా పరిషత్ సమావే శంలో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో మూడు వేల మద్యం దుకాణాలకు 90 వేల దరఖాస్తులు రాగా ప్రభుత్వానికి మద్యం లాటరీ ల ద్వారా రూ. 1800 కోట్ల ఆదాయం (ఎనిఇనీఎవ)వచ్చిం దన్నారు. మద్యం ధరల తగ్గింపుపై కమిటీ వేశామని, నాణ్యతపాటు తక్కువ ధరకు మద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. త్వరలో కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.ల్యాబ్‌లో 9 రకాల పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. గతంలో డిస్టిలరీ,తయారీ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పారిశ్రామిక వ్యవస్థను వైసీపీ నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరానికి కేంద్రం నుంచి రూ. 12 వేల కోట్లు తీసుకొచ్చామని అన్నారు.

# వైఎస్ కుటుంబ సమస్యను టీడీపీకి ఆపాదించడం దారుణం.: ఏపీ మంత్రి సత్యప్రసాద్



అమరావతి : ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కుటుంబ సమస్యను టీడీపీకి ఆపాదించడం దారుణమని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. మంగళవారం తిరుమలను దర్శించుకున్న మంత్రికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పండితులు ఆలయ మర్యాదల ప్రకారం తీర్థప్రసాదాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.వైసీపీ పార్టీ అబద్దాలపునాది మీద పుట్టిందని, ఎప్పుడూఅబద్దాలే ఆడుతుందని విమర్శించారు.ఆస్తిగొడవలను షర్మిలబయటపడితే టీడీపీని విమ ర్శించ డమేంటి ?.. అని ప్రశ్నించా రు. అబద్దాలను నిజం చేసేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.వైసీపీ హయాంలో రాష్ట్ర ప్రజానికం అనేక ఇబ్బందులు పడిందని, ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు 130 కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం మంచి ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమాలు విజయవంతం కావాలని వేంకటేశ్వరస్వామిని కోరినట్లు వివరించారు.

# ఏపీని చంద్రబాబు నేరాంధ్రప్రదేశ్‌గా మార్చేస్తున్నారు..

## ఎంపీ విజయసాయిరెడ్డి ఫైర్



అమరావతి :ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు విధ్వంసకర, రాక్షస పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) వేదికగా చంద్రబాబు పాలనపై విమర్శలు గుప్పించారు.గత ఐదేళ్ల పాలనలో జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలబెట్టారని విజయసాయిరెడ్డి తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా, విద్యా ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దారని చెప్పారు. కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్, మద్యాంధ్రప్రదేశ్, అనారోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చేస్తున్నారని మండిపడ్డారు."చంద్రబాబు సంపద సృష్టి" లో భాగంగా గ్రామాల్లో మద్యం దుకాణాల కోసం జనాభా ప్రాతిపదికన ధర నిర్ణయం చేస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు. అధిక మొత్తం వెచ్చించి మద్యం దుకాణాలను దక్కించుకున్న టీడీపీ సిండికేట్ వ్యాపారులు గ్రామాలలో బెల్ట్ షాపులు లైసెన్స్ ఇచ్చేస్తున్నారని అన్నారు. బెల్ట్ షాపుల కోసం జనాభా.. మద్యం విక్రయాల.. స్థాయిని బట్టి రెండు లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇందులో స్థానిక టీడీపీ నాయకులే మొత్తం ప్రక్రియలో చక్రం తిప్పుతున్నారని అన్నారు. ఎక్సైజ్ అధికారులు అటువైపు చూడకుండా.. దరిదాపుల్లో మరో బెల్ట్ షాపు ఏర్పడకుండా?. సిండికేట్ వ్యాపారులే అన్నీ చూసుకుంటున్నారని అన్నారు. అందుకే ఈ టీడీపీ ప్రభుత్వాన్ని దొంగ ప్రభుత్వం.. దోపిడీ ప్రభుత్వం అని మండిపడ్డారు.

# యువత తలచుకుంటే అద్భుతాలు

## రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్29):యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఎంపికైన 155 మందికి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతలు సరిగా లేకుంటే దేశంలోకి పెట్టుబడులు రావని, తీవ్రవాదులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, వ్యవసాయ విధానంలో పెను మార్పులు తీసుకొచ్చామన్నారు.

# సంపాదకీయం

బుధవారం 30-10-2024

## మరో యుద్ధం తప్పదా....

పశ్చిమాసియాలో ప్రతికార యుద్ధం పీక్స్‌కు చేరుకుంది. గొలుసులా కొనసాగుతున్న పరిణామాల మధ్య యుద్ధంలో చివరి అంకం మొదలైనట్లే కనిపిస్తోంది. దాదాపు ఐదు దేశాల్లోని మిలీషియాతో తలపడుతున్న ఇజ్రాయెల్.. చివరిగా ఇరాన్‌పై దృష్టి పెట్టింది. 45 ఏళ్ల తర్వాత ఇరాన్‌కు ఇజ్రాయెల్‌కు మధ్య ప్రత్యక్ష యుద్ధం షురూ అయ్యిందనే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తానికి మిడిల్ ఈస్ట్, అత్యంత భయంకరమైన పరిస్థితుల మధ్య అల్లాడుతోందిమిడిల్ ఈస్ట్‌లో ప్రధాన ప్లేయర్ల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈ రెండు దేశాలూ తలపడితే మధ్య ప్రాచ్యం మసై పోతుందేమో అనే అనుమానాలు ఇప్పుడు మరింత ఎక్కువయ్యాయి. అక్టోబరు 1న, ఇరాన్ ఇజ్రాయెల్‌పై ప్రయోగించిన క్షిపణి దాడికి 25 రోజుల తర్వాత ఇజ్రాయెల్ ప్రతిస్పందించింది. ఇరాన్‌పై "ఖచ్చితమైన దాడులు" అనే పేరుతో అక్టోబర్ 26 తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. గత కొన్ని నెలలుగా ఇరాన్ ఇజ్రాయెల్‌పై చేస్తున్న నిరంతర దాడులకు ప్రతిస్పందనగా.. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్, ఇరాన్ సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు నిర్వహిస్తుందని ఒక ప్రకటనలో ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని సైనిక స్థావరాలపై సూర్యోదయానికి ముందే ఇజ్రాయెల్ దాడి ముగిసింది. ఇరాన్‌లోని సైనిక లక్ష్యాలపై ఖచ్చితమైన దాడులను నిర్వహించడం ద్వారా ప్రస్తుతానికి ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యం నెరవేరిందని పేర్కొంది. అక్టోబరు 1న, ఇరాన్ ఇజ్రాయెల్‌పై దాదాపు 180 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. వీటిలో చాలా క్షిపణులను అమెరికా దళాల సహాయంతో నిర్మించిన ఇజ్రాయెల్ వైమానిక రక్షణ వ్యవస్థ కూల్చివేసింది. అయితే, ఇరాన్ చేసిన ఆ దాడి? లెబనాన్‌లోని హిజ్బుల్లాకు, ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేసిన వరుస దాడులకు ప్రతిస్పందనగా చేసినట్లు ఇరాన్ పేర్కొంది. అలాగే, హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రల్లాను వైమానిక దాడిలో చంపేసింది ఇజ్రాయెల్. ఆ తర్వాత, సరిహద్దుల గుండా దక్షిణ లెబనాన్‌లోకి ఇజ్రాయెల్ సైన్యాన్ని పంపింది. లెబనాన్‌పై కూడా వైమానిక దాడులు తీవ్రతరం చేసింది. ఈ దాడుల్లో హిజ్బుల్లాను తుడిచిపెట్టేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. దీనితో లెబనాన్‌లో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆకస్మిక దాడులతో లెబనాన్ అల్లకల్లోలం అయ్యింది., ఈ ఏడాది ఏప్రిల్‌లో కూడా ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. దశాబ్దాలుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేయడానికి ఇరాన్ ప్రాక్సీలుగా మిడిల్ ఈస్ట్‌లోని పలు తీవ్రవాద గ్రూపులను వినియోగించుకుంటుంది. అయితే, ఇటీవల కాలంలో ఇరాన్ నేరుగా ఇజ్రాయెల్‌పై చేసిన దాడి మాత్రం ఏప్రిల్ నెలలోనే జరిగింది. నిజానికి, ఇజ్రాయెల్‌పై పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ ఆకస్మిక దాడి ప్రారంభించిన మరుసటి రోజు, అంటే, గతేడాది అక్టోబర్ 8 నుండి ఇజ్రాయెల్, హిజ్బుల్లా సరిహద్దు కాల్పుల యుద్ధంలో ఉన్నారు. యుద్ధం తీవ్రమయ్యి గాజాలో ఇజ్రాయెల్ దాడులపై అంతర్జాతీయంగా విమర్శలు కూడా వచ్చాయి. గాజా స్ట్రిప్‌ని బాంబులతో జల్లెడ పట్టిండి ఇజ్రాయెల్. పదుల సంఖ్యలో హమాస్ అగ్ర నాయకత్వాన్ని అంతం చేస్తూ వచ్చింది. అయితే, హమాస్‌కు సంఘీభావంగా లెబనాన్ కేంద్రంగా నడుస్తున్న హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పై రాకెట్లను కాల్చడం ప్రారంభించింది. దీనితో, కొన్ని రోజులు ఇజ్రాయెల్–హిజ్బుల్లా యుద్ధం భీకరంగా కొనసాగింది. ఇక, ఇరాన్ బ్యాకప్‌గా ఉన్న ఈ గ్రూపులపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో అప్పడప్పుడు ఇరాన్ కూడా కలుగజేసుకుంటూ ఉంది. అదే, తాజాగా ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడి చేయడానికి కారణం అయ్యిందియుద్ధం మొదలైనప్పటి నుండీ ఇజ్రాయెల్‌కు అమెరికా సహకారం ఎక్కువగా ఉంది. ఎర్రసముద్రంలో ఇజ్రాయెల్‌కు వెళ్లి వచ్చే ఓడలపై దాడి చేస్తున్న హౌతీ తీవ్రవాదులను ఎదుర్కోవడం దగ్గర నుండీ ఇజ్రాయెల్‌కు ఆయుధ సహకారం, సైనిక శిక్షణా సహకారం వంటివి అందిస్తూనే ఉంది. అయితే, ఇరాన్‌పై చేస్తున్న దాడుల్లో మాత్రం అమెరికా నేరుగా పాల్గొనలేదని పేర్కొంది. అయితే, యూఎస్ ప్రెసిడెంట్ బైడెన్, ఇతర ఉన్నతాధికారులు ఇజ్రాయెల్ చేస్తున్న నిర్దిష్ట లక్ష్య దాడులను కొనసాగించమని ప్రోత్సహిస్తున్నారు. ఇరాన్‌పై తాజా దాడి కూడా అందులో భాగంగానే జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక, ఈ దాడులకు ఇరాన్ ప్రతిస్పందిస్తే, దాని నుండి ఇజ్రాయెల్‌ని రక్షించడానికి యునైటెడ్ స్టేట్స్ సిద్ధంగా ఉందని, ఇజ్రాయెల్ వైమానిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి అధికారులు రెడీ ఉన్నారని అమెరికా వెల్లడించింది. ఇజ్రాయెల్ తాజాగా చేసిన దాడులను ఇరాన్ రక్షణ వ్యవస్థ అడ్డుకున్నట్లు ఇరాన్ పేర్కొంది. దీనివల్ల "పరిమిత నష్టం" మాత్రమే జరిగిందని ఇరాన్ వెల్లడించింది. అక్టోబర్ 26 తెల్లవారుజామున ఇరాన్ వ్యాప్తంగా సైనిక కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేసినట్లు తెలిపింది. టెహ్రాన్, ఖుజెస్తాన్, ఇలాం ప్రావిన్సులలోని సైనిక కేంద్రాలలోని కొన్ని భాగాలపై ఈ దాడి జరిగినట్లు ఇరాన్ నివేదించింది. "ఈ దాడిని ఇరాన్ సమగ్ర వాయు రక్షణ వ్యవస్థ విజయవంతంగా అడ్డుకుందని వెల్లడించింది. టెహ్రాన్‌తో పాటు దేశం చుట్టూ అనేక ప్రాంతాలలో వైమానిక రక్షణను మోహరించినట్లు ఇరాన్ అధికారులు చెప్పారు. అయితే, "ఇటీవల కాలంలో ఇరాన్ చేసిన దాడులకు ప్రతిస్పందన ఈ తాజా దాడితో ముగిసిందనీ.. ఇజ్రాయెల్‌కు ఉన్న తక్షణ బెదిరింపులను అడ్డుకున్నామని" ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ వెల్లడించింది. "ఇక ఇరాన్ కొత్తగా మరో రౌండ్ దాడులు ప్రారంభిస్తే.. ఇజ్రాయెల్ మరింత తీవ్రంగా ప్రతిస్పందస్తుందని" హెచ్చరికలు కూడా చేశారు. ఈ విషయంలో ఇజ్రాయెల్ స్పష్టంగా ఉందనీ.. ఇజ్రాయెల్‌ను ఇంకా ఎవరైనా బెదిరించే ప్రయత్నం చేసినా. పేర్కొంది. ఇజ్రాయెల్‌కు హాని కలిగించాలని కోరుకునే వారందరూ దానికి భారీ మూల్యం చెల్లించవలసి ఉంటుందని వెల్లడించారు. "నిర్ణయాత్మకంగా వ్యవహరించే సామర్థ్యం, సంకల్పం రెండూ ఇజ్రాయెల్ దగ్గర ఉన్నాయని ఈ రోజు నిరూపించమని" అన్నారు.

# పొరపాట్లు లేకుండా సర్వే చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబరు 29, (న్యూస్ పల్స్),సామాజిక మరియు ఆర్థిక సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సామాజిక ఆర్థిక సర్వే, ధాన్యం కొనుగోళ్లు, నవంబర్ 2వ తేదీన రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు హన్మకొండలో నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహనకలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లును సిద్ధం చేయాలని తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో పర్యవేక్షకులకు మాస్టర్ ట్రైనరులతో శిక్షణా కార్యక్రమం ఉంటుందని, తదుపరి పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వే లో పాల్గొననున్న ఎన్యూమరేటర్లుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 933 బ్లాకులు ఏర్పాటు చేశామని ఈ సర్వే ప్రక్రియ నవంబర్ 25 వరకు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు అన్ని వర్గాల సమగ్ర సమాచార సేకరణ ప్రక్రియపై నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణపై ప్రజలు కుల సంఘాల నాయకులు, మేధావులు, సంచార జాతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న బిసి సంక్షేమ అధికారి కార్యాలయంలో విజ్ఞాపనలు అంద చేయాలని తెలిపారు. బీసీ కమిషన్ ద్వారా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు, సూచనలు సేకరించబడుతున్నాయని, కమిషన్, సభ్యులు ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటిపై వివరణాత్మక నివేదికను రూపొందించనున్నారని తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు మండల, గ్రామ స్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో కొనుగోలుకు సన్నదంగా ఉండాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించిందని, ఈ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ అవినాష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తానని మోసం..

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు



హైదరాబాద్ : డబుల్ బెడ్‌రూం ఇండ్లుఇప్పిస్తానని చెప్పి ఓ వ్యక్తి పలువురిని మోసం చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. కేపీహెచ్‌బీ కాలనీలో వేణుగోపాల్ దాస్ అనే వ్యక్తి నకిలీ పత్రాలు, తాళాలు చూపించి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తానని 15 మంది బాధితులను బురిడీ కొట్టించాడు. ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.లక్షా 70 వేల నుంచి 2.5 లక్షలు వసూలు చేశాడు. వేణుగోపాల్ ఇచ్చిన తాళాలు తీసుకొని ఇండ్లకు వెళ్తే.. ఇండ్లలో అసలైన లబ్ధిదారులు ఉండటంతో విస్తుపోవడం బాధితుల వంతయింది. మోసపోయామని గ్రహించిన బాధితులు వేణుగోపాల్ దాస్‌పై కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉత్తర గాజాపై ఇజ్రాయెల్ దాడి..


### 55 మంది పాలస్తీనియన్లు మృతి



న్యూఢిల్లీ: ఇజ్రాయెల్ హమాస్ మధ్య యుద్ధం కారణంగా పశ్చిమాసియా అట్టుడుకుతోంది. గాజా నగరంపై ఇజ్రాయెల్ దళాలు వరుస దాడులను కొనసాగిస్తున్నాయి. తాజాగా ఉత్తర గాజా పట్టణంలోని బీట్ లాహియాలో గల నివాస భవనంపై ఐడీఎఫ్ జరిపిన దాడిలో 55 మంది పాలస్తీనియన్లు మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు. ఈ విషయాన్ని పాలస్తీనా సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ తెలిపింది. అనేక మంది బాధితులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు భావిస్తున్నారు. మరణించిన వారిలో మహిళలు, పిల్లలు ఉన్నట్లు స్థానిక మీడియా నివేదించింది. అయితే, ఈ దాడిపై ఇజ్రాయెల్ ఇంకా స్పందించలేదు. రెండు రోజుల కిందట కూడా బీట్ లాహియాలో ఆరు భవనాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఆ దాడుల్లో 35 మంది మృతి చెందారు. దీంతో పాటు ఓ ఇంటిపై జరిగిన దాడిలో మరో 10 మంది మృతి చెందగా.. అనేక మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ దాడులతో జబాలియా, బీట్ లాహియా, బీట్ హనౌన్ ప్రాంతాల్లో లక్షలాది మంది ప్రజలు అల్లాడుతున్నారని పాలస్తీనియన్ సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ తెలిపింది. ఆహారం, వైద్య సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొంది.

## హిజ్‌బొల్లా కొత్త నేతగా షేక్ నయిమ్ కాస్సెమ్

బీరుట్: లెబనాన్‌కు చెందిన మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లా కొత్త నేతను ప్రకటించింది. షేక్ నయిమ్ కాస్సెమ్ ఆ సంస్థ కొత్త అధినేతగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇటీవల ఇజ్రాయిల్ జరిపిన దాడిలో హిజ్‌బొల్లా నేత హసన్ నస్రల్లా మృతిచెందిన విషయం తెలిసిందే. నస్రల్లాకు చాన్నాళ్లుగా కాస్సెమ్ డిప్యూటీగా చేశారు. హసన్ మృతి తర్వాత యాక్టింగ్ లీడర్‌గా కూడా చేశారు. హిజ్‌బొల్లాకు చెందిన సురా కౌన్సిల్ కాస్సెమ్‌ను నేతగా ఎన్నుకున్నది. సుమారు మూడు దశాబ్దాల పాటు నస్రల్లాకు డిప్యూటీగా కాస్సెమ్ చేశారు. విజయం సాధించే వరకు నస్రల్లా పాలసీలతో పోరాడనున్నట్లు హిజ్‌బొల్లా కొత్త నేత తెలిపారు. మరో వైపు ఇజ్రాయిల్ నిర్వహించిన దాడిలో.. 60 మంది మృతిచెందారు. ఓ అయిదు అంతస్తుల భవనంపై అటాక్ జరిగింది. దాంట్లో నార్త్ గాజాకు చెందిన పాలస్తీనియన్లు ఉంటున్నారు. మృతిచెందిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులు ఉన్నారు.



## 3 రోజుల క్రితం కుమారుడు మృతి చెందినా..

## గుర్తించలేక మృతదేహంతోనే అంధ తల్లిదండ్రులు



నాగోలు, అక్టోబర్ 29: ఇంట్లో కుమారుడు మూడు రోజుల క్రితం మృతి చెందినా ఆ ఆంధ తల్లిదండ్రులు తెలుసుకోలేకపోయారు. కొడుకు వచ్చి తమకు భోజనం పెడతాడని ఆకలితో అలమటిస్తూనే ఎదురు చూడసాగారుకానీ తమ పక్కనే కొడుకు మృత దేహం ఉందనే విషయాన్ని ఆ అంధ వృద్ధ దంపతులు తెలుసుకోలేకపోయారు. ఇంట్లో దుర్వాసన వస్తుంటే ఎలుకో, పిల్లో చనిపోయి ఉంటుందని అనుకున్నారేగానీ.. తమ కన్నబిడ్డే మృతి చెందాడని తెలుసుకోలేకపోయారు. ఆకలితో అలమటిస్తూ ఆ వృద్ధ జంట మూడు రోజులుగా ఇంటి బటయకు రాకపోవడం.. పైగా ఇంటి నుంచి దుర్వాసన రావడంతో ఇరుగు పొరుగు పోలీసులకు సమాచారం అందించారం అందిచడంతో ఈ విషయం వెలుగు చూసింది. ఈ హృదయ విదరాక ఘటన హైదరాబాద్ నాగోలు ఠాణా పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం?తెలంగాణలోని నాగోలు జైపూర్‌కాలనీ సమీప అంధుల కాలనీలోని ఓ అద్దె ఇంట్లో గత నలభై ఏళ్లుగా కలువ రమణ (59), శాంతికుమారి (64) దంపతులు నివసిస్తున్నారు. వీరిద్దరికీ కంటి చూపు లేదు. రమణ ట్రైబల్ వెల్ఫేర్‌లో ఉద్యోగి. అక్కడి ప్రభుత్వ వసతిగృహంలో కిందిస్థాయి ఉద్యోగి. రమణకు కంటి చూపు లేక పోవడంతో వేరే వ్యక్తిని తన ఉద్యోగంలో సహాయకుడిగా పెట్టుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ప్రదీప్.. తన భార్యతో కలిసి వేరు కాపురం ఉంటున్నాడు. చిన్న కుమారుడు ప్రమోద్ (32) తన భార్యతో కలిసి తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. ప్రమోద్ పెయింటర్‌గా పని చేస్తూ కుటుంబాన్న పోషించుకుంటున్నాడు. అయితే ఇటీవల ప్రమోద్ మద్యానికి బానిస కావడంతో నాలుగు రోజుల క్రితం అతడి భార్య, ఇద్దరు కుమార్తెలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. నాటి నుంచి ప్రమోద్ పనిమానేసి, తల్లిదండ్రులతో ఉంటున్నాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం మద్యం తాగి వచ్చిన ప్రమోద్‌కుమార్‌కు ఫిట్స్ రావడంతో ఇంట్లోనే మృతి చెందాడు. కంటి చూపులేని రమణ, శాంతకుమారి కుమారుడు తమ కళ్ల ఎదుటే చనిపోయి పడి ఉన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. కుమారుడు వస్తాడు.. తమకు భోజనం పెడతాడని ఎదురు చూడసాగారు. బయటకు వచ్చేందుకు శక్తి లేక.. అదే ఇంట్లో మృతదేహంతో మూడు రోజులకుపైగా ఉన్నారు. సహాయం కోసం అరిచినా వారి గొంతు బయటికి వినిపించలేనంత నీరసించిపోయారు. దీంతో స్థానికులకు కూడా తెలియలేదు. సోమవారం మధ్యాహ్నం వారి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు నాగోలు పోలీసులకు సమాచారమిచ్చారు. ఒంటి గంట సమయంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటి తలుపులు తీసి చూడగా.. లోపలి దృశ్య వారిని కలచివేసింది. కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం.. ఆ పక్కనే మంచంపై తల్లిని, కొద్దిదూరంలో తండ్రిని గుర్తించి బయటకు తీసుకొచ్చారు. మూడు రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో ఇద్దరూ మాట్లాడలేకపోతున్నారు. పోలీసులు వారికి ఆహారం అందించి, పెద్ద కుమారుడికి సమాచారం ఇచ్చి రప్పించారు. అతడు వచ్చాక తల్లిదండ్రులను అతడికి అప్పగించి, మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పని చేస్తున్న బండి సంజయ్ : జగదీష్ రెడ్డి

హైదరాబాద్ : బీఆర్‌ఎస్‌ను నామరూపాలు చేస్తామన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. బండి సంజయ్ చేష్టలు కేంద్ర ప్రభుత్వ సహాయ మంత్రిగా లేవు, రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రి అనే విషయాన్ని మర్చిపోయాడన్నారు. రేవంత్ రెడ్డిని కాపాడలనే తాపత్రయం ఆయనలో ఎక్కువగా కనిస్తుందన్నారు. బీఆర్‌ఎస్‌పైన కేటీఆర్ పైన అక్కసు వెళ్లగక్కుతు న్నాడు. వాస్తవానికి బీజేపీ, కాంగ్రెన్ మధ్య వైరుధ్యం అనుకుంటారు. కానీ, తెలంగాణలో విచిత్రంగా ఆ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో మోదీ, రాహుల్ మధ్య రోజు యుద్ధం జరుగుతుంటే దానిని వదిలిపెట్టి రాష్ట్రంలో రేవంత్‌రెడ్డిని కాపాడేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నావని ప్రశ్నించారు. నువ్వు ఎంత బుకాయించిన రేవంత్ రెడ్డితో కలిసి పని చేస్తున్నావనే విషయాన్ని దాయలేవన్నారు. రాజ్ పాకాల ఇంట్లో దావత్ చేసుకుంటే పోలీసులను ఉలిగొల్పి తప్పుడు కేసులు పెట్టారు. ఆ విషయంలో సీఎం రేవంత్ ఫెయిల్ అయ్యారు. సీఎంను కాపాడేందుకు బండి సంజయ్ కరీంనగర్ కార్పొరేటర్ స్థాయికి దిగజారి మాట్లాడటం నీ స్థాయికి తగదన్నారు. బీఆర్‌ఎస్‌ను నామరూపాలు చేస్తామనడం నిన్నుంచి కాదు. కేంద్రంలో బీజేపీ ఆక్సిజన్ మీద నడుస్తుందనే విషయం మర్చిపోవద్దన్నారు. నువు బీజేపీ పార్టీనా, కాంగ్రెస్ పార్టీనా అనే విషయాన్ని ఆలోచించుకోవాలన్నారు. చిల్లర మాటలు మాట్లాడి అభాసుపాలు కావొద్దని హితవు పలికారు.



# శ్రీశైలంకు కృష్ణానదిలో సీ ప్లేన్ సర్వీసులు

కర్నూలు, అక్టోబరు 29, విజయవాడ వాసులు సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న సీ ప్లేన్ సర్వీసులకు ముహుర్తం ఖరారైంది. డిసెంబర్ 9 నుంచి కృష్ణానదిలో సీ ప్లేన్ సర్వీసులు ప్రారంభం కానున్నాయి. 2019లోనే ప్రారంభం కావాల్సి ఉన్నా అనివార్య కారణాలతో మరుగున పడిన సీప్లేన్ సర్వీసుల్ని ప్రయోగాత్మకంగా నడుపనున్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా కృష్ణా నదిలో సీ ప్లేన్ సర్వీసులు అతి త్వరలో ప్రారంభం కానున్నాయి. విజయవాడ నగరంలో సీ ప్లేన్ సర్వీసుల్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు కొద్ది నెలల క్రితమే కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రావ్మోహన్ నాయుడు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం 2014-2019 మధ్య కాలంలో ప్రకాశం బ్యారేజీ ఎగువున సీ ప్లేన్ సర్వీసుల్ని నడిపేందుకు అనుమతులిచ్చినా కార్యరూపం దాల్చలేదు.ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో, ప్రకాశం బ్యారేజీలో మళ్లీ సీ ప్లేన్ అంశం జీవం పోసుకుంది. కేంద్రం ఈ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్టు ప్రకటించింది. దీంతో విజయవాడకు పర్యాటకం ఉండే అనుకూలతల నేపథ్యంలో శ్రీశైలం క్షేత్రానికి తొలి సర్వీసులు ప్రారంభించాలని నిర్ణయించారు. డిసెంబర్ 9 నుంచి ఈ విమాన సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 9న ప్రారంభించనుంది. భవిష్యత్తులో మరిన్ని రూట్లకు ఈ సర్వీసులను విస్తరించనుంది.ప్రకాశం బ్యారేజీ ఎగువున విస్తరించిన కృష్ణా జలాల్లో సీ ప్లేన్ సర్వీసులు విజయవాడ వాసులకు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. విజయవాడ నుంచి శ్రీశైలం వరకు తొలి దశలో సీ ప్లేన్ సర్వీసును ప్రారంభించనున్నారు. డిమాండ్ను బట్టి ఈ సర్వీసులను మరిన్ని పెంచుతారు. ఇతర పర్యాటక ప్రాంతాలకు సర్వే చేపట్టి అయా ప్రాంతాలకు విస్తరిస్తారు.ప్రాజెక్టులో భాగంగా ప్రకాశం బ్యారేజీ దగ్గర వాటర్ ఏరోడ్రమ్ ఏర్పాటు చేస్తారు. సీ ప్లేన్లోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా వాటర్ వే కూడా ఏర్పాటు చేస్తారు. వాటర్ ఏరో డ్రమ్ ఏర్పాటు కోసం ఇప్పటికే పౌర విమానయాన సంస్థ అధికారులు సర్వే చేపట్టారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం దిగువున దుర్గాఘాట్ సమీపంలో ఫ్లైఓవర్ దిగువన ఉన్న స్థలంలో వాటర్డ్రోమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను ఇక్కడ చేస్తారు.సీప్లేన్ సర్వీసుల ద్వారా విజయవాడ – శ్రీశైలం పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం సులువు కానుంది. విజయవాడలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామిని దర్శించుకుని శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జులను కూడా దర్శించుకునే భాగ్యం ప్లేన్ ద్వారా కలగనుంది. రెండు ప్రాంతాల మధ్యన టెంపుల్ టూరిజం మరింత అభివృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్నారు.సీ ప్లేన్ ల్యాండింగ్ కోసం ఒక వాటర్ వే ఏర్పాటు చేస్తారు. విమానం ల్యాండింగ్ అయిన తర్వాత, టేకాఫ్ తీసుకునే ముందు ప్రయాణికులను ఎక్కించుకోడానికి వాటర్ వే నిర్మాణం చేపడతారు. వాటర్ వే కోసం జెట్టీల నిర్మాణం చేపడతారు. ఈ జెట్టీ సమీపంలోకి విమానం వస్తుంది. ప్రయాణికులు జెట్టీ ద్వారా బోటులోకి రాకపోకలు సాగించాల్సి ఉంటుంది.విజయవాడ నుంచి బయలుదేరిన సీ ప్లేన్ నేరుగా శ్రీశైలంలో పాతళగంగ దగ్గర కృష్ణానదిలో ల్యాండ్ అవుతుంది. సీప్లేన్ సర్వీసుల్ని ఇంకా ఖరారు చేయలేదు. విజయవాడ-శ్రీశైలం సర్వీస్ విజయవంతం అయితే భవిష్యత్తులో హైదరాబాద్లోని హుస్సేన్ సాగర్, విశాఖపట్నంలకు కూడా సీప్లేన్ సర్వీసులు విస్తరిస్తారు. శ్రీశైలం రూట్కు లభించే ఆదరణ బట్టి మిగిలిన సర్వీసులను నిర్వహిస్తారు.

# ఆయన మనకొద్దు...

## అధిష్టానానికి తమ్ముళ్ల వినతి

ఏలూరు, అక్టోబరు 29, ఏలూరు జిల్లాలో ఆయన పరిచయం అక్కర్లేని నేత. 2019 నుంచి 2024 వరకు ఓ వెలుగు వెలిగారు. కానీ 2024 ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ వెంటనే వైసీపీకి రాంరాం చెప్పారు. ఇప్పుడు టీడీపీలో చేరడానికి ట్రై చేస్తున్నారు. అయితే టీడీపీ హౌస్ ఫుల్ బోర్డు పెట్టేసింది. ఆయన్ను చేర్చుకోవద్దని తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు.ఏలూరు జిల్లా రాజకీయాలు ఎప్పుడూ హాట్ హాట్గా ఉంటాయి. ఇక్కడ అంతా క్యాస్ట్ పాలిటిక్స్ నడుస్తాయి. అవే ఎన్నికలపై ప్రభావం చూపుతాయి. అందుకే ప్రధాన పార్టీలు చాలా జాగ్రత్తలు తీసుకొని అభ్యర్థులను రంగంలోకి దింపుతాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఏలూరులో రసవత్తరంగా సాగాయి. ఎట్టకేలకు కూటమి అభ్యర్థి విజయం సాధించారు.ఇక్కడిదాకా బాగానే ఉన్నా.. ఇప్పుడు రాజకీయం వేగంగా మారుతోంది. 2024 ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసిన ఆళ్ల నాని ఓడిపోయారు. ఓటమి తర్వాత నాని జిల్లా అధ్యక్ష పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. దీంతో ఆయన జనసేనలో చేరతారనే ప్రచారం జరిగింది. కానీ.. అనూహ్యంగా ఆళ్ల నాని టీడీపీలో చేరడానికి ప్రయత్నిస్తున్నట్టు తాజాగా వార్తలు వస్తున్నాయి.ఇప్పటికే టీడీపీలోని కీలక నేతలతో సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. ఏలూరులో తన ఉనికిని కాపాడుకోవాలంటే.. ప్రాధాన్యత ఉన్న పోస్టు కావాలని.. ఆ హామీ ఇస్తేనే పార్టీలో చేరతానని నాని చెప్పినట్టు తెలిసింది. కానీ.. పార్టీ నుంచి మాత్రం స్పష్టమైన హామీ నానికి లభించలేదు. పక్కా హామీ కోసం ఆళ్ల నాని వెయిట్ చేస్తున్నట్టు ఏలూరులో టాక్.అయితే అసలు సమస్య ఇక్కడే మొదలైంది. ఆళ్ల నాని టీడీపీలో కీలక నేతలను కలిశారని తెలియగానే.. ఏలూరు టౌన్లోని కొందరు టీడీపీ నాయకులు లోకేష్ దగ్గరకు వెళ్లినట్టు తెలిసింది. 2019 నుంచి 2024 వరకు ఆళ్ల నాని తమను ఇబ్బందులకు గురిచేశారని.. ఆయన్ను పార్టీలో చేర్చుకోవద్దని స్పష్టం చేసినట్టు సమాచారం. అటు లోకేష్ కూడా వారి వాదనతో అంగీకరించినట్టు తెలిసింది.కూటమి అధికారంలోకి వచ్చాక.. ఏలూరు జిల్లా వైసీపీ దాదాపు ఖాళీ అయ్యింది. కీలక నేతలు అందరూ అటు జనసేనలోనో.. ఇటు టీడీపీ లోనే జాయిన్ అయ్యారు. దీంతో హౌస్ ఫుల్ అయ్యింది. ఈ కారణంగానే నానిని చేర్చుకోవడానికి ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. నానికి జిల్లా వ్యాప్తంగా మంచి ఫాలోయింగ్ ఉంది. అలాంటి లీడర్ ఏ పదవి లేకుండా టీడీపీలో జాయిన్ అయితే.. విలువ తగ్గిపోతుందని నాని ఫ్యాన్స్ అంటున్నారు.ప్రస్తుతం ఏలూరు ఎమ్మెల్యేగా ఉన్న బడేటి చంటి మాత్రం నాని రాకపై అభ్యంతరం వ్యక్తం చేయలేదని తెలుస్తోంది. కానీ.. ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం నాని చేరికను గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా, జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన నానికి ఇలాంటి పరిస్థితి రావడం ఏంటనే చర్చ ఏలూరులో జరుగుతోంది. అయితే.. ఆయన టీడీపలో కాకుండా జనసేనలో చేరితే బాగుంటుంది అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆస్తుల వివాదం...

## ఎవరికి ప్లస్... ఎవరికి మైనస్

హైదరాబాద్, అక్టోబరు 29, వైసిపి అధినేత జగన్ పరిస్థితి బాగాలేదు.ఎన్నికల్లో వైసిపి ఓడిపోయిన నాటి నుంచి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను బయట పెట్టేందుకు వైసిపి సిద్ధపడుతుండగా.. ఇంతలో వైఎస్సార్ కుటుంబ ఆస్తి వివాదం ఇరుకనపెట్టేలా మారింది.ఏపీ రాజకీయాలు హిట్ ఎక్కుతున్నాయి. ప్రధానంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో నెలకొన్న ఆస్తి వివాదం దుమారానికి దారితీస్తోంది. అయితే ఈ విషయంలో తప్పెవరిది? అనే దానిపై బలమైన చర్చ నడుస్తోంది.షర్మిల తనకు క్షోభకు గురి చేస్తున్నారని జగన్ ఆరోపిస్తుండగా.. తండ్రి అకాల మరణంతో జగన్ మాట మార్చారని ఆరోపిస్తున్నారు షర్మిల. పరస్పర లేఖాస్త్రాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతోంది. గత పది రోజులుగా మీడియాలో ఇదే హైలెట్ అవుతోంది. ఇతర అంశాలు పక్కకు వెళ్లిపోయాయి. అయితే కూటమి పార్టీలు నిశితంగా ఈ పరిణామాలను గమనిస్తున్నాయి. అయితే షర్మిల వెనుక చంద్రబాబు ఉన్నారని వైసీపీ అనుమానిస్తోంది. చంద్రబాబు ప్రోత్సాహంతోనే షర్మిల జగన్ పై విరుచుకుపడుతున్నారని వైసీపీ నేతలు భావిస్తున్నారు.ఇదే విషయాన్ని బయటపెట్టారు కూడా.అయితే మీ కుటుంబ వివాదంలో మమ్మల్ని లాగొద్దంటూ చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు.గతంలో కూడా వివేకానంద రెడ్డిని తామే హత్య చేశామని చెప్పారని.. లేనిపోని నిందలు వేశారని చంద్రబాబు గుర్తు చేశారు. అయితే తల్లిని, చెల్లెలిని న్యాయం చేయలేని నాయకుడు రాష్ట్రానికి ఏం చేస్తాడు అంటూ మంత్రులుసెటైర్లు వేయడం ప్రారంభించారు.తద్వారా ఈ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భావించారు.అయితే వైయస్సార్ కుటుంబ ఆస్తి వివాదం నేపథ్యంలో జరిగిన పరిణామాలతో.. కూటమి ప్రభుత్వానికి సంబంధించి సమస్యలు బయటకు రాలేదు.ప్రభుత్వ వైఫల్యాలను బయటపెడతామని చెప్పిన వైసీపీ ప్రయత్నాలు ఈ వివాదంతో ఆగిపోయాయి.కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఇసుక విధానంపై అనేక రకాల విమర్శలు వచ్చాయి.దీనిపై గట్టిగా పోరాటం చేయాలని వైసిపి భావించింది.వైసిపి హయాంలో కంటే ఇసుక ఖరీదైన వస్తువుగా మారిపోయిందని ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేశారు. ఈ వైఫల్యం పై పోరాడాలని నిర్ణయించారు. దీనికి ముహూర్తం కూడా పెట్టుకున్నారు. కానీ ఇంతలో కుటుంబ ఆస్తి వివాదం తెరపైకి రావడంతో వైసిపి డిఫెన్స్ లో పడిపోయింది. షర్మిల నుంచి వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే ప్రయత్నంలో నేతలు ఉండిపోయారు. దీంతో ఇసుక విధానం పై పోరాటం తాత్కాలికంగా నిలిచిపోయింది.మరోవైపు ఏపీలో ప్రైవేటు మద్యం దుకాణాలు తెరుచుకున్నాయి.అయితే పారదర్శకంగా ప్రైవేటు షాపులు ఏర్పాటు చేశామని ప్రభుత్వం చెబుతోంది.కానీ అధికార పార్టీ కను సన్నల్లోనే తతంగం అంతా జరిగిందని వైసీపీ చెప్తోంది.అసలు మద్యం ధరలు తగ్గలేదని.. పాత ధరలతోనే విక్రయిస్తున్నారని ఆరోపిస్తోంది. దానిపైనే పోరాడేందుకు సిద్ధపడింది. ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు నిర్ణయించింది. తమ మద్యం పాలసీపై అప్పట్లో ఆరోపణలు చేశారని.. ఇప్పుడు చంద్రబాబు సర్కార్ చేస్తున్నది ఏమిటని నిలదీసేందుకు సిద్ధమయింది. అయితే ఇంతలో ఆస్తివివాదం తెరపైకి వచ్చింది.షర్మిల వెర్సెస్ వైసీపీ నేతలు అన్నట్టు పరిస్థితి మారింది. మరోవైపు సరస్వతి పవర్ కంపెనీ అనేది ఏర్పాటు చేయకుండానే.. భూములు కొల్లగొట్టారని ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. తద్వారా జగన్ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. మొత్తానికైతే గత పది రోజులుగా జరుగుతున్న పరిణామాలు కూటమి పార్టీలకు కలిసి వచ్చేలా ఉన్నాయి. వైసీపీకి మాత్రం భారీ డ్యామేజ్ చేశాయి.

# గుంటూరు ఆర్టీసీ డిపో కి 100 విద్యుత్తు బస్సులు

## ఒకసారి ఛార్జింగ్ చేస్తే 150 కిలోమీటర్లు

గుంటూరు,100 విద్యుత్తు బస్సులను గుంటూరు ఆర్టీసీకి కేటాయించనున్నారు. ఇందులో 20 బస్సులు అల్ట్రా డీలక్స్ సర్వీసులుగా నడుస్తాయి. మిగతా బస్సులన్ని పల్లెవెలుగు బస్సుల కింద తిప్పుతారు. వీటిని ఒకసారి ఛార్జింగ్ చేస్తే 150 కిలోమీటర్లు నడుస్తాయి. ప్రస్తుతానికి 100 కిలోమీటర్ల లోపు దూరం ఉన్న ప్రాంతాలకే వీటిని ఉపయోగిస్తారు. వీటికి ఛార్జింగ్ స్టేషన్ ను పెదకాకాని బస్టాండ్ వెనక ఆర్టీసీకి ఉన్న 3.5 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. భవిష్యత్తులో ఫాస్ట్ ఛార్జింగ్ కేంద్రాలు అందుబాటులోకి వస్తే పల్నాడు బస్టాండ్ లో కూడా ఏర్పాటు చేస్తారు. గుంటూరులో ప్రధానంగా కాలుష్యం ఎక్కువవుతుండటంతో దీన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో ఎక్కువ కిలోమీటర్లు ప్రయాణించిన ఎక్స్ప్రెస్ బస్సులను పల్లెవెలుగు బస్సుల్లా మార్చి తిప్పుతున్నారు. అయితే వీటి నిర్వహణ వ్యయం బాగా పెరుగుతుండటంతో విద్యుత్తు బస్సుల వైపు ప్రభుత్వం మొగ్గు చూపింది. త్వరలోనే ఈ బస్సులు రాష్ట్రానికి రానున్నాయి.

# ఏపీ ప్రభుత్వంపై జాతీయ మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు




అమరావతి : ఆంధ్రప్రదేశ్లో మహిళలు, యువతి, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై వైసీపీ మహిళా నాయకులు జాతీయ మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ అఘాయిత్యాలను అరికట్టడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందంటూ ఆరోపించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 77 మంది మహిళలపై లైంగికదాడులు, హత్యలు జరిగాయని పేర్కొన్నారు. చిన్నారులపై లైంగికదాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన దిశాయాప్ను నిర్వీర్యం చేశారని ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు.జాతీయ మహిళా కమిషన్ జోక్యం చేసుకోవాలని కమిషన్ యాక్టింగ్ చైర్పర్సన్ విజయభారతిని కోరారు. ఆమెను కలిసిన వారిలో వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు , ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, ఎంపీ డాక్టర్ తనుజారాణి, మాజీ పార్లమెంటు సభ్యులు చింత అనురాధ, మాధవి తదితరులున్నారు.

# 60 వేల మంది లెక్క తీసే పనిలో పోలీసులు

విజయవాడ, అక్టోబరు 29, నేరాలను కట్టడి చేయడానికి ఏపీ పోలీసులు వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. గతంలో నేర చరిత్ర ఉన్నవారి లేటెస్ట్ ఫొటోలను సేకరిస్తున్నారు. వాటిని డేటా బేస్కు అనుసంధానం చేయనున్నారు. వారి కదలికలపై ఎల్లప్పుడూ నిఘా పెట్టి.. నేరాలను నియంత్రించేందుకు పక్కా ప్లాన్ చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్లో రౌడీషీటర్లు, నేరచరిత్ర ఉన్నవారిపై పోలీసులు ఫోకస్ పెంచారు. వారి కదలికలపై గట్టి నిఘా పెడుతున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా వారి కదలికలను నిరంతరం గమనిస్తూ.. నేరాలకు అడ్డుకట్ట వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. నేరాలకు పాల్పడక ముందే నియంత్రించటం, నేరం చేస్తే వెంటనే అదుపులోకి తీసుకోవటం దీని ద్వారా సులభం అవుతుందని పోలీసులు చెబుతున్నారు.ఏపీలో గత ఐదేళ్లలో నేరాలు విపరీతంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబా కీలక ఆదేశాలు ఇచ్చారు. నేరానికి పాల్పడిన వెంటనే పోలీసులకు పట్టుబడేలా సాంకేతిక వ్యవస్థను అమల్లోకి తీసుకురావాలని ఆదేశించారు. దీంతో ఏపీ పోలీస్ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవస్థను త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉంది.ఏపీలో 41 వేల 698 మంది హిస్టరీ షీటర్లు, 28 వేల 658 మంది రౌడీషీటర్లు ఉన్నారని పోలీస్ లెక్కలు చెబుతున్నాయి. వీరిలో దాదాపు 12 వేల మందికి సంబంధించి పాత ఫొటోలే పోలీసుల దగ్గర ఉన్నాయి. ప్రస్తుతం వారి ముఖ కవళికలు పూర్తిగా మారిపోయాయి. దీంతో ఎఫ్ఆర్ఎస్లో వారిని గుర్తించటం కష్టంగా మారింది. అందుకే ఇప్పుడు మళ్లీ వారి తాజా ఫొటోలు సేకరిస్తున్నారు. వీటిని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయనున్నట్టు పోలీసులు చెబుతున్నారు.ఏపీలోని ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 14 వేలకు పైగా కెమెరాల్లో 1000కి పైగా కెమెరాల్లో ఎఫ్ఆర్ఎస్ సాంకేతికత ఉంది. మిగతా 13 వేల కెమెరాల్లోనూ దాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన లైసెన్సులను పోలీసు శాఖ తీసుకుంటోంది. ప్రైవేట్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకూ ఈ సాంకేతికతను పెట్టుకోవాలని ప్రోత్సహించనున్నట్టు పోలీసులు చెబుతున్నారు.తాజాగా సేకరిస్తున్న వారి ఫొటోలన్నింటినీ.. వివరాలతో సహా పోలీస్ డేటా బేస్కు అనుసంధానం చేయనున్నారు. వాటిల్లో రికార్డయిన రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు ఈ సీసీ కెమెరాలున్న ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగుతుంటే.. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్కు, అక్కడి నుంచి సంబంధిత పోలీస్ స్టేషన్కు మెసేజ్ వెళ్తుండి. రౌడీషీటర్లు ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పటి నుంచి.. ఎక్కడెక్కడ తిరుగుతున్నారు? ఏం చేస్తున్నారు? ఎవరెవర్ని కలుస్తున్నారు? అనేది నిరంతరం గమనించే వెసులుబాటు కలుగుతుందని పోలీస్ అధికారులు వివరిస్తున్నారు. దీని ద్వారా నేరాలు తగ్గే అవకాశం ఉందని అంటున్నారు.

# కాణిపాకం ఆలయ ప్రధాన అర్చకుడిపై సస్పెన్షన్ వేటు

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ ప్రధాన అర్చకుడిపై వేటు పడింది. ఆలయ ప్రధాన అర్చకుడు ఎన్. సోమశేఖర్ గురుకుల్ను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం ఆలయ ఉప ప్రధాన అర్చకుడిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.ఎస్.గణేశ్ గురుకల్ను ఇంచార్జి ప్రధాన అర్చకుడిగా నియమించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఈవో గురుప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.అర్చకుడిగా ఉద్యోగం పొందే సమయంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించడంతో పాటు.. వాటితో పదోన్నతులు పొందారని సోమశేఖర్పై ఆరు నెలల క్రితం లాయర్ రవికుమార్ దేవాదాయ శాఖ కమిషనర్కు ఫిర్యాదు చేశారు. దీంతో తప్పుడు ధ్రువీకరణ పత్రాల విషయాన్ని పరిశీలించి నివేదిక అందజేయాలని దేవాదాయ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో విచారణ జరిపిన అధికారులు.. సోమశేఖర్ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించినట్లుగా నిర్ధారించారు. సోమశేఖర్ను ఆలయ ప్రధాన అర్చకుడి బాధ్యతల నుంచి సస్పెండ్ చేశారు.



# విజయవాడలో ఈవెంట్ డ్యాన్సర్ అనుమానాస్పదంగా మృతి

అమరావతి : విజయవాడలో ఓ ఈవెంట్ డ్యాన్సర్ అనుమానాస్పదంగా మృతి చెందడం నగరంలో కలకలం రేపుతుంది. కాకినాడకు చెందిన బంటుపల్లి వెంకటలక్ష్మి(25) హైదరాబాద్లో ఈవెంట్ డ్యాన్సర్గా హైదరాబాద్లో పనిచేస్తుంది. ఈనెల 28న విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆమె స్నేహితురాలు జ్యోతి ఇంటికి వెళ్లింది. అక్కడ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని స్నేహితురాలు జ్యోతి పోలీసులకు సమాచారం అందించింది.ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమె ఒంటిపై గాయాలు ఉండడంతో హత్యగా భావిస్తున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆత్మహత్య చేసుకుందా? లేదా ఎవరైనా హత్య చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన-సీపీఐ నిరసన

విశాఖపట్నం,విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాద నను వ్యతిరేకిస్తూ... విశాఖ లో సీపీఐ నేతలు ధర్నా చేశారు.ఆర్టీసీ కాంప్లెక్స్ ...కూడలి విద్యుత్ కేంద్రం వద్ద నిరసన తెలిపారు. విద్యుత్ ఛార్జీల ప్రభుత్వ నిర్ణయం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడా కంపెనీల దోపిడి, పాలకులు, అధికారులు అవినీతి, అసమ ర్థ విధానాలే ఈ భారాలకు కారణ మన్నా రు. దోపిడీని, అవినీతిని అరికట్టి ప్రజలపై విద్యుత్ భారా లను తగ్గించాల్సిన తెలుగుదేశం అదే దోపిడీ విధానాలను కొన సాగించడం, మాట తప్పడం తగదు అని అన్నారు.చార్జీలు రద్దు అయ్యే వరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రమాదకర విధానా లను కొనసాగిస్తే కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు అని అన్నారు.

## వాటర్ ప్లాంట్ పునరుద్ధరణకు హామీ ఇచ్చిన మంత్రి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 29- రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు శాఖా మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి చొరవతో అవుకు మెట్ట మినరల్ వాటర్ ప్లాంట్ కు మోక్షం కలిగింది. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్టలో నిరుపయోగంగా మారిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి పరిశీలించారు. బనగానపల్లె పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో గతంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వీయ సౌజన్యంతో ఈ ప్లాంట్ ను నిర్మించడం జరిగింది. అయితే ఈ వాటర్ ప్లాంట్ వైసీపీ పాలకుల కక్ష పూరిత రాజకీయాలతో నాడు నిరుపయోగంగా మారిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణకు అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే వాటర్ ప్లాంట్ సమీపంలో ఉన్న డ్రైనేజీ కాల్వను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక అధికారులకు మంత్రి సూచించారు.

## ఘనంగా ధన్వంతరి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 29-శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల విజయలక్ష్మి వారి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరి స్వామికి అభిషేకం, అర్చనలు, హోమ కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తాదులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యం. సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రామ మద్దయ్య (టిడిపి కౌన్సిలర్), యం. శీనయ్య ట్రెజరర్, నాగ పుల్లయ్య (ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, జర్నలిస్ట్ పరదేశి సుబ్బయ్య, నాయీబ్రాహ్మణ బంధువులు, మిత్రులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల కొరకు సిద్ధం కండి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 29--సిపిఐ నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు పాల్గొని పార్టీ బలోపేతానికి పార్టీ ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ, రానున్న రోజుల్లో జరగబోయే సిపిఐ శత జయంతి ఉత్సవాల జయప్రదం కోసం అందరు పనిచేయాలని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయాలనీ వారు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు జిల్లా కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ . సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు

- పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు వస్తాయి.
- జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్



విభారె న్యూస్ అక్టోబర్ 29 కర్నూలు జిల్లా ప్రతినిధి..ఏ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు కూడా మధ్యవర్తుల ద్వారా రావు. నిరుద్యోగ యువత దళారుల మాటలు నమ్మి, డబ్బులు ఇచ్చి,మోస పోవద్దు. దళారాలు ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఆశ కలిగించి,నమ్మించి. మోసాలు చేస్తారు జాగ్రత్త. నిరుద్యోగ యువత ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలు చేస్తున్నారని పలువురు బాధితులు కర్నూల్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దృష్టికి వచ్చారు. నిందితులపై చర్య లు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా ప్రజలు,నిరుద్యోగ యువత ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రవేట్ ఉద్యోగాలు రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తాయన్నారు. సాఫ్ట్ వేర్ జాబ్స్,బ్యాంకులలో ఉద్యోగాలు, సచివాలయాలలో ఉద్యోగాలు,హోంగార్డ్సు ఉద్యోగాలు,పుడ్ కార్పోరేషన్ లో ఉద్యోగాలంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోతూనే ఉన్నారన్నారు. ఏ ఉద్యోగం అయినా మధ్యవర్తుల ద్వారా రాదన్నారు. ఎవరైనా వచ్చి డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామంటే అలాంటివి నమ్మిమోసపోవద్దన్నారు. అమాయకులనే లక్ష్యంగా ఎంచుకుని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దళారులు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఎక్కడైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, డబ్బులు వసూలు చేసే వారి గురించిన సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్లో ముందుస్తుగా ఫిర్యాదు చేసి తెలియజేయాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువగా అవుతున్నా కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉద్యోగాల పేరుతో దళారుల మాటలు నమ్మిమోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని పోటీ పరీక్షలు,ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా యువతకు, విద్యార్థులకు,జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.


# ప్రతిభకు పురస్కారాలు

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 29- .కర్నూలు రేంజ్ డీఐజీ కి జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , అడిషనల్ ఎస్పీ ఎన్ .యుగంధర్ బాబు పూల మొక్కలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ ల డిఎస్పీలు, సిఐలు, ఎస్సై లతో కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ , నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ మాట్లాడుతూనంద్యాల జిల్లాలో నంద్యాల,ఆత్మకూరు,డోన్,ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి సమీక్షించారు. సబ్ డివిజన్ ల వారీగా పోలీసుస్టేషన్ లలో కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకొని అందుబాటులోని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు పూర్తి చేసి చార్జి షీట్ ఫైల్ చేయ్యలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ. విధుల్లో సబ్ డివిజన్ ల వారీగా ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులకు , సిబ్బంది కి ప్రశంసా పత్రాలు , రివార్డులు జిల్లా ఎస్పీ అందజేశారు. నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.మల్లికార్జున గుప్తా. సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ పి.సురేశ్ కుమార్ , శ్రీశైలం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు. డోన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాషా. ఆర్మూడు రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్. ఫింగర్ ప్రింట్ సబ్ ఇన్స్పెక్టర్ భరత్. ఆర్ ఆర్ ఎసై దాదాపీరా ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం. కానిస్టేబుల్ వెంకటేష్ , స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ శాంతిరెడ్డి. మల్లికార్జున , డోన్ రూరల్ కానిస్టేబుల్ సురేష్ టౌన్ కానిస్టేబుల్ హరి. అవుకు కానిస్టేబుల్ జిలాని. నందికొట్కూరు కానిస్టేబుల్ చిన్న చెన్నయ్య. పరశురాముడుమొదలగు వారికి అప్పగించిన విధులలో ఉత్తమ ప్రతిభ కనపరచినందుకుగాను కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ కుమార్ గారు మరియు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందించారు .ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశంలో పాలకొమ్ము చెట్టు పై వాగ్వివాదం







విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 29-- పురపాలక సంఘంలోని ఎన్జీవో కాలనీ ప్రధాన రహదారి నుంచి లలితానగర్ వరకు 60 అడుగుల వెడల్పు ఉన్న రహదారిని రైల్వే ట్రాక్ పరిసరాల్లో 30 అడుగులకే కుదించాలన్న నిర్ణయంపై పురపాలక కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. నంద్యాల మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని మంగళవారం చైర్పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి నిర్వహించారు. బృహత్తర ప్రణాళికలోని రోడ్డును కుదించడం తగదని ఫ్లోర్డర్ మహబూబ్ వలి అభ్యంతరం చెప్పారు. పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే 30 అడుగులకే కుదించాలన్న కూడా నిర్ణయం తీసుకుందని టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి తెలిపారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 30 అడుగులకే రహదారిని కుదించారని వైస్ చైర్మన్ పామ్ షావలి అన్నారు, పట్టణంలోని నాగులకుంట రోడ్డులోని పాలకొమ్మ చెట్టు స్థలంలో దుకాణాలు ఎలా నిర్మిస్తారని కౌన్సిలర్ షాదిక్ బాష. కలామ్ ప్రశ్నించారు. 2017 సంవత్సరంలో పాలకొమ్ము చెట్టు పడగొట్టారని ఇప్పుడెందుకు ఈ విషయాన్ని రద్దాంతరం చేస్తున్నారని కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్ అన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన హైందవులు పవిత్రంగా భావించి పూజించే పాలకొమ్మ చెట్టు ఉన్న సర్వే నెం. 841 స్థలాన్నికబ్జాదారులు ఆక్రమించుకున్నారని తప్పుడు సర్వే నెంబరు చూపించి చెట్టును నరికి వేశారని తెలిపారు. సదరు స్థలం తనదని మున్సిపల్ అధికారులఅండదండలతో అప్రూవల్‌తెచ్చుకొని కోట్ల రూపాయలువిలువ చేసే పాల కొమ్మ చెట్టు ఉన్నస్థలాన్ని యదేచ్ఛగా కబ్జా చేసిషాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని కౌన్సిలర్లు షాదిక్. కలామ్ ప్రశ్నించారు. హైకోర్టు లో కేసు నడుస్తోందని ఎందుకు ఇప్పుడు దీనిని ఇంతటితో అపేయాలని ఖండే శ్యాంసుంధర్ లాల్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆధారాలతో సహా మున్సిపల్ అధికారులు హైకోర్టు కు తెలపాలని ఛైర్ పర్సన్ మాబున్నిసా అన్నారు. ఈ విషయం పై కౌన్సిల్ సమావేశం లో రగడ జరిగింది. 25 వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్లే ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేపించాలని కోరారు. తప్పకుండా అలాగే చేస్తామని కమిషనర్ అన్నారు. పలువురు కౌన్సిలర్లు కుక్కల బెడద ఎక్కువగా ఉందని. శానిటేషన్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ దేశం సులోచన మాట్లాడుతూ కంపోచర్ జేసీబీలు పనిచేయడం లేదని అన్నారు. మా వార్డులో చెత్త సేకరణ కోసం తప్ప కుండా ఓ ట్రాక్టర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. ఎమ్ ఈఈ. డీఈలు. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. రెజ్వాన. ఆర్ ఓ . శానిటేషన్ సూపరైజర్ మురళీధర్. లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలీసులకు పదోన్నతులతోనే గుర్తింపు,ఉత్సాహం.



విభారె న్యూస్ అక్టోబర్ 29 కర్నూలు జిల్లా ప్రతినిధి.. కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్. 11 మంది ఎఎస్సైల కు ఎస్సైలుగా పదోన్నతులు. రాయలసీమ రేంజ్ లోని అనంతపురం జిల్లాకు చెందిన 4 గురికి, సత్యసాయిజిల్లాకు చెందిన 7 మంది ఎఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతులు రావడం జరిగింది. ఈ సంధర్బంగా మంగళవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఎస్సైలు కర్నూలు రేంజ్ డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతులు రావడం అభినందనీయమని, మిగిలిన సర్వీసును కూడా రిమార్కు లేకుండా పూర్తి చేయాలని,విధులలో మంచి ప్రతిభ కనబరచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్సైలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ సూచించారు. వీరందరూ 1990 బ్యాచ్ కు చెందిన వారు. ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు ఉన్నారు.

## డిపోను ఆకస్మిక తనిఖీ చేసిన జి. విజయరత్నం..



విభారె న్యూస్ అక్టోబర్ 29 ఎమ్మిగనూరు..స్థానిక ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ డిపోలో విజయవాడ నుండి ఏపీఎస్ఆర్టీసీ చీఫ్ మెకానికల్ఇంజనీర్ (మెకానికల్) జి. విజయరత్నం అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన డిపోలో కేఎంపిఎల్ పెర్ఫార్మన్స్ ఎందుకు తగ్గిందని బస్సులలో ఉన్నటువంటి రిపేరీలను ఎప్పటికప్పుడు చేయాలని ప్రతి వెహికల్ క్షుణ్ణంగా తనిఖీ చేసి ఓకే చేసి డ్రైవర్లకు ఇవ్వాలని బస్సు బయటికి వెళ్లిన తర్వాత ఎక్కడ కూడా ఆగకుండా సర్వీసును పూర్తిచేసేలా చూడాల్సిన బాధ్యత మెకానికులపై ఉంటుందని ఆయన అన్నారు. కేఎంపిఎల్ తెచ్చేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు డిపో మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు. కేంపియల్ తెచ్చేందుకు ఎటువంటి సూచనలు పాటించాలో డిపో మేనేజర్ డ్రైవర్లకు తెలియజేయాలని డిపో పెర్ఫార్మన్స్ పెరిగేటట్లు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాసులు డిప్యూటీ సిటిఎం కర్నూలు హరినాథ్ బాబు ఎమ్మిగనూరు డిపో సిఐ జీవి నాగరాజు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎల్లప్ప, సూపర్ ఇంతెండెంట్ పర్సనల్ పంపాపతి, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎమ్మెస్ వాసులు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ గ్యారేజీ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పవర్ అనుమతులపై ఆరా

అమరావతి, అక్టోబరు 29, ఇంటి గుట్టు లంకకు చేటని పెద్దలు చెబుతారు. కొన్ని విషయాల్లో గుట్టుగా ఉండాలన్నది దానర్థం. ప్రస్తుతం మాజీ సీఎం జగన్‌కి చెందిన సరస్వతీ పవర్ కంపెనీ విషయంలో ఏం జరిగింది.. జరగబోతోంది?గతంలో సరస్వతి పవర్ కంపెనీకి కేటాయింపులపై ప్రభుత్వం వివరాలు సేకరిస్తోందా? కేటాయింపులు రద్దు చేస్తుందా? లేక సీఐడీ విచారణకు ఆదేశిస్తుందా? జగన్-షర్మిల వివాదంలో కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయా? అవుననే సమాధానం వస్తోంది. జగన్-షర్మిల వివాదం నేపథ్యంలో సరస్వతి పవర్ కంపెనీకి సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తోంది ప్రభుత్వం. వీటిని కేటాయించిన భూములు రద్దు చేయాలని రైతుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. రాజకీయ నేతలు సీఐడీ విచారణకు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నో ఏళ్లగా పోరాటం చేస్తున్నారు గురజాల టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు. ఈ కంపెనీకి భూముల కేటాయింపు ఎక్కువ భాగం పల్నాడు ప్రాంతంలో ఉండడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. సరస్వతి పవర్ కంపెనీకి సంబంధించి 1500 ఎకరాల్లో ప్రభుత్వ భూములున్నట్లు తెలుస్తోంది. దీని వ్యవహారాలు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిధిలోకి రావడంతో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఆ కంపెనీ భూముల్లో ప్రభుత్వం, కొండ ప్రాంతం, పోరంబోకు, చుక్కల భూములున్నట్లు అంతర్గత సమాచారం. మరో రెండురోజుల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు నివేదిక అందజేయనున్నారు అధికారులు. అటవీ, పర్యావరణ అనుమతులపైనా దృష్టి పెట్టారు. సరస్వతీ పవన్ కంపెనీ భూములపై పోరాటం చేస్తున్నారు టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు. ఈ క్రమంలో గత టీడీపీ సర్కార్ గనుల కేటాయింపును రద్దు చేసింది. అయితే వైసీపీ అధికారంలోకి రాగానే

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190